**India Foundation for the Arts (IFA)** announces
**Request for Proposals**
for the **Arts Research** programme
**Deadline: Monday, August 10, 2026**

# ఇండియా ఫౌండేషన్ ఫర్ ఆర్ట్స్

కళల పరిశోధన కార్యక్రమానికి
ప్రతిపాదనలు ఆహ్వానిస్తోంది.

**చివరి తేది: సోమవారం, ఆగష్టు 10, 2026**

ఇతర భాషల్లో చదివేందుకు ఇక్కడ క్లిక్ చేయండి

2025లో తిరిగి ప్రారంభించబడిన IFA కళల పరిశోధన కార్యక్రమం, కళలలో పరిశోధనకు భిన్నమైన, సరళమైన విధానాల విలువను గుర్తిస్తుంది. ఈ కార్యక్రమం కింద సృజనాత్మక, పాండిత్య లేదా సాంస్కృతిక ఆచరణలో పాదుకున్న జ్ఞానం, ఆలోచనల రూపాలను అన్వేషించే ప్రాజెక్టులను మేము అమలు పరుస్తాము. భారతదేశంలో కళాత్మక అభ్యాసం ద్వారా చరిత్ర, వ్యక్తీకరణలపై విభిన్న దృక్కోణాలను బయటకు తీసుకువస్తాము, దీని ద్వారా పరిశీలన, సహచర్య, ప్రతిఫలనాలు, ప్రయోగాల ద్వారా కళల గురించి లోతైన అవగాహనను పెంపొందించుకుంటాము.

**ఈ ప్రాజెక్టులలో, కళల పరిశోధనను ఇలా అర్థం చేసుకోవచ్చు:**

- ➔ కళలలో పరిశోధన చేయడానికి, నిర్వచించడానికి, వ్యాప్తి చేయడానికి కొత్త మార్గాలను అభివృద్ధి చేయగల అభ్యాస రూపం. పరిశోధనను, పత్ర రచనను (documentation) దాటే ప్రయోగాలను పెంపొందించే అధ్యయనాలను మేము ప్రోత్సహిస్తాము, కళలను ఎవరు పరిశోధించగలరు? ఏది పరిశోధన చేయడానికి ముఖ్యమైనదవుతుంది? ఎలా అవుతుంది? అనే సవాళ్ళను ముందుంచుతాము.

- ➔ శరీరం, సాంకేతికత, వ్యక్తిగత కథనాలు, జ్ఞాపకాలు, అనుభవాలు, సంబంధాలు, ఊహల ద్వారా తెలుసుకోవడం, ఆలోచించడం లాంటి ప్రత్యేకమైన మార్గాల ద్వారా పద్ధతులను తిరిగి ఊహించుకోవడం, నూతన భావనాత్మక భూమికలను బద్దలుకొట్టడం.

- ➔ ఒకరి సృజనాత్మక/కళాత్మక/సాంస్కృతిక అభ్యాసంపై ప్రత్యక్ష విచారణ. స్వీయ - ప్రతిచర్యాత్మక పరిశోధన ప్రక్రియలను, వ్యక్తులు తమ స్వంత లేదా ఇతరుల అభ్యాసాలతో విమర్శనాత్మకంగా, ఉత్సుకతతో, భవిష్యత్తును చూసే రీతిలో నిమగ్నమయ్యే పరిశోధనా ప్రక్రియలను అన్వేషించడానికి మేము ఆసక్తిగా ఉన్నాము.

- ➔ భారతదేశంలో చరిత్రలు, సాంస్కృతిక వారసత్వం, కళాత్మక పద్ధతుల వ్యక్తీకరణలను పునఃపరిశీలించే విభిన్న దృక్కోణాలను అందించే ప్రస్తుత కథనాలు, ప్రాతినిధ్యాల రూపాలను ప్రశ్నించడం. ఈ పరిశోధనను సమాజ

ఒడంబడిక (Social Engagement), కళానుబంధ రంగాల చరిత్రను తిరిగి సందర్శించడం, భవిష్యత్తులో కళాత్మక ప్రక్రియలు ఎలా ఉండవచ్చో అన్వేషించడం వంటి అంశాల పరంగా చూడవచ్చు.

➔ కొత్త భాషలు, పదజాలాలు, దేశీ వనరుల సృష్టికి దారితీసే అణగారిన గొంతుకలను వ్యక్తీకరించడానికి ఒక సాధనం. ఇందులో 'బలహీన' (marginal) లేదా 'ఆధిపత్య' (dominant) అంటే ఏమిటో తిరిగి అంచనా వేయడం కూడా.

➔ సంభాషణల ద్వారా విభాగాలు, కళారూపాల మధ్య అర్థవంతమైన మార్పిడిని ప్రోత్సహించే ప్రాజెక్టులను అమలు చేయాలని మేము కోరుకుంటున్నాము (ఉదాహరణకు; కళ, సైన్స్; కళ, తత్వశాస్త్రం; కళ; డిజిటల్ మీడియా; సిద్ధాంతం; అభ్యాసం). కళాత్మక, పరిశోధన ప్రక్రియలు, సిద్ధాంతం, సంస్కృతి, సంస్థలు, సాంకేతికతల మధ్య కొత్త రకాల భాగస్వామ్యం, సహకారాన్ని కోరుకునే వారితో నిమగ్నమవ్వడానికి మేము ఆసక్తిగా ఉన్నాము.

➔ పరిశోధనకు ఊతమిచ్చే అనువాదం ద్వారా అనువాద అభ్యాసం చుట్టూ ఉన్న చర్చను అన్వేషించాలనుకునే, బహుభాషా విధానాలతో ప్రయోగాలు చేయాలనుకునే మరియు/లేదా అనువాద సాంస్కృతిక విలువను అధ్యయనం చేయాలనుకునే వ్యక్తుల నుండి మేము ప్రతిపాదనలను ప్రోత్సహిస్తాము.

**కళలలో పరిశోధన ఆలోచనను విస్తరించే ఈ దృష్టి కేంద్రాల వెలుపలి దరఖాస్తులకు కూడా స్వాగతం.**

**కార్యక్రమ కాలవ్యవధి:**

కనీసం **ఒక సంవత్సరం**, గరిష్టంగా **18 నెలలు**

**బడ్జెట్:**

మీరు **రూ. 5,00,000/-** వరకు బడ్జెట్ చేయవచ్చు. ప్రతిపాదిత బడ్జెట్‌లో 35% మించకుండా మీరు గౌరవ వేతనాన్ని అభ్యర్థించవచ్చు. (దయచేసి సంస్థాగత ఓవర్‌హెడ్‌లు, భవన ఖర్చులు లేదా మౌలిక సదుపాయాల అభివృద్ధికి బడ్జెట్ చేయవద్దు. బడ్జెట్ పరికరాల కొనుగోలుకు కూడా అనుమతించదు, కానీ మీరు ప్రాజెక్ట్ కోసం పరికరాలను కొనుగోలు చేయాల్సి వస్తే, ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత దానిని IFAకి తిరిగి ఇవ్వాలి.)

**ఎవరు దరఖాస్తు చేయచ్చు?**

స్కాలర్లు, పరిశోధన చేస్తున్నవాళ్ళు, కళా కార్యకర్తలు, క్యూరేటర్లు, అనువాదకులు, కళా బోధకులు, రచయితలూ, తాత్వికులు, ఆటగాళ్ళు, లేదా పరిశోధనా అభ్యాస వినిమయసీమలో తమను తాము నిలబెట్టేకోవాలనే వాళ్ళు ఎవరైనా.

భారత జాతీయత కలిగిన వాళ్ళైతే మీరు అర్హులే. మీ భాగస్వాములు కూడా భారతీయులే అయిన ఉండాలి.

## సమర్పణ మార్గదర్శకాలు:

- ప్రతిపాదనల అభ్యర్థనకు సంబంధించి ఏవైనా సందేహాలను చర్చించి, ప్రాజెక్ట్ ఆలోచనలను అభివృద్ధి చేయమని మేము మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాము, మీ తుది ప్రతిపాదనను ఆర్ట్స్ రీసెర్చ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ హర్షిత బత్వాల్‌కు harshita@indiaifa.org ద్వారా **శనివారం, జూలై 11, 2026** లోపు **Project Proposal for Arts Research** అనే సబ్జెక్ట్ లైన్‌తో రాయండి.
- మీరు మీ ప్రతిపాదనను ఇంగ్లీష్‌తో సహా ఏదైనా భారతీయ భాషలోనైనా రాయవచ్చు.
- ప్రతిపాదిత ప్రాజెక్టులో పరిశోధన ప్రశ్నలు, ప్రతిపాదిత లక్ష్యాలు, వ్యక్తిగత ప్రేరణ, ఇందులో పాల్గొన్న వాటాదారుల పరంగా స్పష్టత ఉండాలి.
- దరఖాస్తుదారులు ఫలితాలు లేదా ప్రక్రియలతో కూడిన ప్రాజెక్ట్ ఆలోచనలను అభివృద్ధి చేయమని మేము ప్రోత్సహిస్తున్నాము, వీటిని పబ్లిక్ డొమైన్‌లో పంచుకోవచ్చు. ఇవి రాత, దృశ్య, ప్రదర్శన, పర్యవేక్షణ (curatorial), బోధనపరమైన, ప్రాదేశిక, మెటీరియల్, డాక్యుమెంటరీ, ధ్వనిపరమైన, డిజిటల్ లేదా ఏ ఇతర సాంస్కృతిక ప్రమేయమైనా కావచ్చు. ప్రాజెక్ట్‌లు విస్తృత, విభిన్న ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా, అర్థవంతంగా ఉండేలా, ఒకటి కంటే ఎక్కువ రకాల ప్రజలను నిమగ్నం చేసేలా ఉండాలి.
- మీ తుది ప్రతిపాదన, మీ పాఠ్య ప్రణాళిక జీవిత వివరాలు, నిధులను ఎలా వినియోగించాలో వివరించే **వివరణాత్మక బడ్జెట్ వివరణను** **ఆగష్టు 10, 2026, రాత్రి 11:59 (IST)** గంటలకు లేదా అంతకు ముందు harshita@indiaifa.org కు 25 MB కి మించని ఒకే ఇమెయిల్‌లో ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

## అర్హత ప్రమాణాలు

**ఇండియా ఫౌండేషన్ ఫర్ ది ఆర్ట్స్ (IFA)** దాని వివిధ కార్యక్రమాల కింద ప్రాజెక్టులను అమలు చేస్తుంది. ఈ కార్యక్రమాల కింద దరఖాస్తు చేసుకోవడానికి అర్హత ప్రమాణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- భారతీయ పౌరులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందులో PIO (భారత సంతతికి చెందిన వ్యక్తులు), OCI (భారతదేశ విదేశీ పౌరుడు) కార్డ్ హోల్డర్లు భాగం కాదు.
- దరఖాస్తుదారులు గుర్తింపు, పౌరసత్వ రుజువు కోసం పాన్ కార్డ్‌తో పాటూ వీటిలో ఒకటి కలిగి ఉండాలి - భారతదేశపు పాస్‌పోర్ట్ లేదా ఆధార్ కార్డ్ లేదా భారతదేశపు ఓటరు కార్డ్.
- వ్యక్తులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. ఏ రకమైన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకోలేవు.
- ప్రాజెక్ట్‌లలో సహకారులు ఉంటే, వారు కూడా భారతీయ పౌరులు అయి ఉండాలి.
- IFAతో ఆర్థిక నేర చరిత్ర ఉన్న వ్యక్తులు అర్హులు కాదు.
- మునుపటి IFA గ్రాంట్ నుండి IFA అంగీకరించిన డెలివరీలను సమర్పించడంలో విఫలమైన వ్యక్తులు అర్హులు కాదు.

- భవిష్యత్తులో ఏ కారణం చేతనైనా దరఖాస్తు చేసుకోవడానికి అనుమతి లేదని IFA నుండి గతంలో లేఖ అందుకున్న వ్యక్తులు అర్హులు కారు.
- IFA అమలు చేసే ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కారు.
- ఒక వ్యక్తి కంటే ఎక్కువ మంది ఉమ్మడి ఖాతా కలిగి ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకవేళ వారు చేయలేకపోతే, వారిలో ఒకరు మాత్రమే ఇతరులతో సహకారులుగా దరఖాస్తు చేసుకోవాలి.

**ఎంపిక ప్రక్రియ:**

షార్ట్‌లిస్ట్ చేయబడిన ప్రతిపాదనలను బాహ్య సభ్యమండలి మూల్యాంకనం చేస్తుంది. దరఖాస్తుదారులు తమ ప్రాజెక్ట్ ఆలోచనలను ప్యానెల్‌కు సమర్పించాల్సి రావచ్చు. ప్రాజెక్ట్ ఎంపికలపై IFA దే తుది నిర్ణయం.

అసంపూర్ణ ప్రతిపాదనలు, దరఖాస్తుదారులు అర్హత ప్రమాణాల పరిధిలోకి రానివి విస్మరించబడతాయని దయచేసి గమనించండి. ఎంపిక చేసిన అన్ని ప్రాజెక్టులను IFA అమలు చేస్తుంది.

**ముఖ్యమైన తేదీలు:**

- ప్రాజెక్టు ఆలోచనలు/ప్రశ్నలను చర్చించేందుకు గడువు: జూలై 11, 2026
- అఖరి ప్రతిపాదన గడువు: ఆగష్టు 10, 2026
- ఎంపికైన ప్రాజెక్ట్స్ ప్రకటన: నవంబర్ 2026
- ప్రాజెక్టు ఆరంభము: జనవరి 2027 (మార్పుకు లోబడి ఉంటుంది)

***వివిధ భాషా సందర్భాలలో చర్చకు దోహదపడేలా ప్రత్యేకంగా ఇంగ్లీష్‌తో సహా భారతీయ భాషలలో ప్రాజెక్టులను IFA ప్రోత్సహిస్తుంది.***

***పిల్లలతో సహా ప్రతి ఒక్కరికీ మద్దతు ఇచ్చే, గౌరవించే, రక్షించే సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి IFA కట్టుబడి ఉందని దయచేసి గమనించండి. దరఖాస్తుదారు దీనికి అనుగుణంగా ఉండాలి. అన్ని సమయాల్లో దానిని సమర్థించాలి.***